# కాంగ్రెస్ పార్టీలో చేరిన తీగల కుటుంబం

## తెలంగాణ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి సమక్షంలో పార్టీలో చేరిన మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాద్ రెడ్డి





**మహేశ్వరం, ఫిబ్రవరి 26, (ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాద్ రెడ్డి నేతృత్వంలో మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట టీకేఆర్ కాలేజ్ నుండి గాంధీభవన్ వరకు వేలాది మందితో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీభవన్లో జరిగిన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బేరా బాలకిషన్( బాలన్న ) నియోజకవర్గం సీనియర్ నాయకులు మర్యాద రాఘవేందర్ రెడ్డి కోర్పోలు రాకేష్ రెడ్డి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీల కు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్స్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాద్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి స్థానిక సంస్థలకు అధికారులు లేకుండా చేసి ఉత్సవ విగ్రహాలుగా తయారుచేసిన పంచాయతీరాజ్ వ్యవస్థను బాగు చేస్తాడనే విశ్వాసంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని.. రంగారెడ్డి జిల్లాతో పాటు మహేశ్వరం నియోజకవర్గ పూర్తిగా వెనుకబడిపోయిందని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన భరోసాతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి పిసిసి జనరల్ సెక్రటరీలు చిలుక మధుసూదన్ రెడ్డి, చిగురింత పారిజాత నరసింహారెడ్డి, టిపిసిసి సభ్యులు దీప భాస్కర్ రెడ్డి, కందుకూరు మాజీ జెడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి, లతోపాటు తుక్కుగూడ మున్సిపాలిటీ మీర్పేట బడంగ్ పేట కార్పొరేషన్ కార్పొరేటర్లు సరూర్నగర్ ఆర్కేపురం డివిజన్ సీనియర్ నాయకులు ఆకుల అరవింద్ కుమార్ నల్లకి ధనరాజ్ గౌడ్.. పున్న గణేష్ నేత..సామిడి గోపాల్ రెడ్డి.. మాజీ జెడ్పిటిసి బంగారు సత్యనారాయణ కందుకూరు మహేశ్వరం మండల నాయకులు సరికొండ మల్లేష్ పాండు కూనా యాదయ్య లతోపాటు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి

జిల్లా కలెక్టరేట్ ఫిబ్రవరి 26, (ప్రజా కలం)

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి అన్నారు.ప్రజావాణికి (82) ఫిర్యాదులు ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (82) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని



వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల వివరాలను నమోదుకై రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రిజిస్టర్ లో నమోదు చేయడం ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి వాటిలో ఎన్ని పరిష్కరించడం జరిగిందని, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని తెలుస్తుందని తెలిపారు. ప్రజావాణికి వచ్చేటప్పుడు రిజిస్టర్ తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులను రాజులుగా చేసే దిశగా అడుగులు

శామీర్ పేట్, ఫిబ్రవరి 26 (ప్రజా కలం ప్రతినిధి ) : నెదర్లాండ్స్ రోబో బ్యాంక్, బేయర్ కంపెనీ సహకారంతో రైతులను రాజులుగా చేసే దిశగా అడుగులు పడ్డాయని శామీర్ పేట రైతు సేవ సహకార సంఘం చైర్మన్ మధుకర్ రెడ్డి అన్నారు. సోమవారం శామీర్ పేట రైతు సేవ సహకార సంఘం కార్యాలయాన్ని చైర్మన్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో బేయర్ కంపెనీ, రాష్ట్రానికి చెందిన సహకార అపెక్స్ బ్యాంకుకు చెందిన ప్రతినిధులు సందర్శించి పని తీరును పరిశీలించారు. అలాగే మూడు చింతలపల్లి మండలంలోని పోతారం గ్రామ పరిధిలో గల పలువురి రైతుల వ్యవసాయ క్షేత్రాలను సైతం వారు సందర్శించి పరిశీలించారు. ఆ వ్యవసాయ క్షేత్రాల్లో డ్రోన్ సహాయంతో మందులు చల్లే పనితీరు విధానాన్ని ప్రయోగాత్మకంగా బేయర్ కంపెనీ వారు నెదర్లాండ్స్ బృందం ఆధ్వర్యంలో రైతులకు చూపించారు. రూ. 600కే డ్రోన్ సహాయంతో వివిధ పంటలకు మందులను చల్లే విధంగా రూపొందించినట్లు బేయర్ కంపెనీ ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించారు. కాగా నెదర్లాండ్స్ రోబో బ్యాంకు ప్రతినిధులు రైతు సహకార సంఘం డైరెక్టర్లతో, రైతులతో మాట్లాడి ఇక్కడి వ్యవసాయ క్షేత్రాల వివిధ పంటల పనితీరును, లాభాల ను, దిగుబడుల పట్ల అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఎదుగుదల, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం సంచలనమైన నిర్ణయం తీసుకొని నెదర్లాండ్స్ దేశానికి చెందిన రోబో బ్యాంకు తో రుణాలను కల్పించడం ఎంతో గర్వకారణం అని తెలిపారు. నెదర్లాండ్స్ దేశానికి చెందిన రోబో బ్యాంక్, తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రుణాలు ఇచ్చేందుకై ముందుకు వచ్చి అండగా నిలిచినందుకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. రాష్ట్రంలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వారు సహకారం అందిస్తుందని ఆయన వివరించారు. అలాగే రైతులకు బేయర్ కంపెనీవారు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందించి తోడ్పాటున అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ఎంతో శుభ పరిణామమని ఆయన తెలిపారు. రైతులు పండించిన పంటలకు లాభాలు పొందే దిశగా నిరంతరం తమ సహాయ సహకారాలు ఉంటాయని చైర్మన్ చెప్పారు.



## గత నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలి

### యూనియన్ జిల్లా అధ్యక్షుడు అలువాల రవికుమార్



మహేశ్వరం, ఫిబ్రవరి 26, (ప్రజా కలం)

గ్రామపంచాయతీ సిబ్బందికి గత నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని ఐదు లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. యూనియన్ జిల్లా అధ్యక్షులు అలువాల రవికుమార్ అధ్యక్షుడు అధ్యక్షతన జరిగిన ధర్నాలో గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వేతనాలు ఇవ్వకుండా కార్మికులను పస్తులు ఉంచుతుంది అన్నారు మల్టీ పర్పస్ వర్కర్ పేరుతో కార్మికులకు కేవలం మూడు నాలుగు ఐదు వేలు మాత్రమే ఇస్తున్న అవి సకాలంలో ఇవ్వని కారణంగా వారి కుటుంబాల పరిస్థితి ఇబ్బందిగా మారిందన్నారు. పంచాయతీ కార్మికులు అర్ధాకులతో అలమటిస్తున్నారని దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వమే అని అన్నారు. మంత్రి సీతక్క తక్షణం నిధులు విడుదల చేసి వేతనాలు చెల్లించకపోతే హైదరాబాద్ ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ప్రమాదవశాత్తు గ్రామపంచాయతీ కార్మికులు మరణిస్తే ఇన్సూరెన్స్ పథకం అమలు చేయకుండా కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు అని అన్నారు ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులందరికీ 18 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో 558 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 6030 మందికి ప్రభుత్వం వేతనాలు చెల్లించడం లేదన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన కార్మికుల మీద రాష్ట్ర ప్రభుత్వం వివక్ష పాటిస్తున్నదని వేతనాల విడుదలనే నిరూపించింది అన్నారు మార్చి ఐదో తారీకు లోపు వేతనాలకు కార్మికుల ఖాతాలో వేయకపోతే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు అనంతరం జాయింట్ కలెక్టర్ గారికి మెమోరం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏ దేవేందర్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఈ నరసింహా ఏ శేఖర్ సిహెచ్ బుగ్గరాములు యూనియన్ నాయకులు వై అశోక్, జయమ్మ భారతమ్మ సుకునమ్మ కారోబార్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించిన హెచ్ బి ఎల్ కంపెనీ



శామీర్ పేట్ , ఫిబ్రవరి 26 (ప్రజా కలం ప్రతినిధి ) : అంగన్ వాడి కేంద్రాల్లో చదువుకుంటున్న చిన్నారులకు పౌష్టికాహారాన్నిస్తూ వారిని ఆరోగ్యంతో తీర్చిదిద్దడమే హెచ్ బి ఎల్ కంపెనీ ద్యేయమని ఆ కంపెనీ సి ఎస్ ఆర్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రం శామీర్ పేట లో నాలుగు అంగన్ వాడి కేంద్రాలకు మండల పరిధిలోని హెచ్ బి ఎల్ కంపెనీ వారు సిఎస్ఆర్ ప్రోగ్రాం కింద దత్తత తీసుకొని ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో పౌష్టి కాహారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సి ఎస్ ఆర్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, ఐసిడిఎస్ అంగన్వాడి సూపర్వైజర్ పద్మ, ఎంపీపీ ఎల్లుబాయి, జడ్పిటిసి అనిత లు కలిసి అంగన్వాడి పిల్లలకు పౌష్టికాహారం కింద పాలు, అరటి పళ్ళు, పల్లి పట్టీలు అలాగే రెండు జతల యూనిఫామ్ దుస్తులు అందజేశారు. అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లలు కూర్చోవడానికి చాపలు, బరువు కొలిచే మిషిన్లు, పిల్లలు పాలు తాగడానికి కప్పులు, పిల్లలు రాసుకోవడానికి పలకలను, అంగన్వాడీ టీచర్లకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ బీ ఎల్ కంపెనీ సి ఎస్ ఆర్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి చిన్నారులు బలవర్దంగా, ఆరోగ్యంగా ఉండేందుకై తమ హెచ్ బీ ఎల్ కంపెనీ తరఫున నిత్యం పాలు, అరటి పళ్ళు, పల్లి పట్టీలు పంపిణీ చేస్తామని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో 25 అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు ఆమె చెప్పారు. 2008 నుంచి రాష్ట్రంలోని పలు అంగన్వాడి కేంద్రాల్లో 2003 మంది పిల్లలకు తమ హెచ్ బి ఎల్ కంపెనీ తరఫున సిఎస్ఆర్ ప్రోగ్రాం కింద పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఎంతో ఉన్నత ఆశయంతో ముందుకు వచ్చి శామీర్ పేటలోని అంగన్వాడి పిల్లలకు సౌకర్యాలతో పాటు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నందుకు హెచ్ బీ ఎల్ కంపెనీ హెడ్ రాఘవేంద్రరెడ్డి, సి ఎస్ ఆర్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి లకు ఎంపీపీ ఎల్లుబాయి, జడ్పిటిసి అనితలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ బీ ఎల్ కంపెనీ ప్రతినిధులు పద్మ, చిరంజీవి, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ దశరథ్ నాయక్

మహేశ్వరం, ఫిబ్రవరి 26, (ప్రజా కలం)

కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండాలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 1,25,000/ రూపాయల విరాళం అందించగా.. ప్రముఖ ఆధ్యాత్మిక వ్యక్త మేఘ మురళి 1,00,116/రూపాయలు , ఉప సర్పంచ్ పాండు నాయక్ 51000/ రూపాయల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని సూచించారు. ఆలయ నిర్మాణాన్ని పరితగతిన పూర్తి చేయాలని ఆలయ పూజారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్,నాయకులు పాండు, హరి, లక్ష్మణ్, రాజు, రాజేష్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

### ఐఏఎస్ అకాడెమీ చీఫ్ మెంటార్ భవాని
### మహేశ్వరం ప్రిన్సిపాల్ రమణమూర్తి
### మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి ధనుంజయ్

**మహేశ్వరం, ఫిబ్రవరి 26, (ప్రజా కలం)**

మహేశ్వరం మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్



విద్యార్థులు ఫైనల్ పరీక్షలకు హాజరవుతున్న క్రమంలో విద్యార్థులు పరీక్షలను ఎలా వ్రాయాలి,పరీక్షలలో ఒత్తిడిని ఎలా అధిగమించాలి అదేవిధంగా ఇంటర్ తర్వాత కెరీర్ ఎలా ఎంచుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈకార్యక్రమానికి విచ్చేసిన అతిథులు విద్యార్థులకు విలువైన సలహాలు,సూచనలు భవిష్యత్తులో ఏ విధమైన కోర్సులు చదివితే ఎలాంటి అవకాశాలు వుంటాయి అని క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో 21వ సెంచరీ ఐఏఎస్ అకాడెమీ చీఫ్ మెంటార్ భవాని, ప్రభుత్వ జూనియర్ కళాశాల మహేశ్వరం ప్రిన్సిపాల్ రమణమూర్తి , మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.ధనుంజయ్, కళాశాల ఉపాధ్యాయులు మరియు సుమారు 230 మంది ఇంటర్ విధ్యార్థులు పాల్గొన్నారు.

## కల్వరి ఎంబి చర్చిలో దుస్తులను పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివగల యాదయ్య

**మహేశ్వరం, ఫిబ్రవరి 26, (ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ మంఖల్ గ్రామంలో కల్వరి ఎంబి చర్చిలో దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకుడు శివగల యాదయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం లో ఉన్న క్రైస్తవులకు దుస్తులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కె ఎల్ ఆర్ గారి ఆధ్వర్యంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మంఖల్ విలేజ్ లో కల్వరి ఎంబి చర్చిలో దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివగల యాదయ్య, కప్పల రాజు, బాకీ సల్మాన్, పాస్టర్ ఏ మార్క్ బాకీ మధు, ఆశీర్వాదం, బలరాం, యేసయ్య, అభిలాష్,కాముల మహేష్, కామల్ల దేవేందర్, బాకీ శ్రావణ్, షర్పుగల్ల కుమార్, నరసింహ, బాకీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి

**మహేశ్వరం, ఫిబ్రవరి 26, (ప్రజా కలం)**

కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా మర్యాదపూర్వకంగా తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మహేశ్వరం నియోజకవర్గంలో సమిష్టిగా అందరూ కలిసి పనిచేయాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



# నూతన తార్ రోడ్డు శంకుస్థాపన

## -సుమారు 16 లక్షల నిధులతో ఎన్ఐఎన్ కాలనీలో తార్ రోడ్డు.

## -డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతర కృషి - కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



మేడిపల్లి (ప్రజాకలం) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ ఎన్ ఐ ఎన్ కాలనీలో వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి వీక్లీ మార్కెట్ వరకు నూతన తార్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ సుమారు 16 లక్షల నిధులతో నిత్యం రద్దీగా ఉండే మార్కెట్ రోడ్డు ప్రజల సౌకర్యార్థం నూతనంగా తారు రోడ్డు నిర్మిస్తున్నామని, వేసవిని దృష్టిలో పెట్టుకుని డివిజన్లో మంచినీటి సమస్యలు లేకుండా ముందస్తుగా నూతన పైప్ లైన్ నిర్మాణాలు చేశామని, నిరంతర ప్రజాసమస్యలపై దృష్టి సారించి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోనే 5వ డివిజన్ ను అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని, డివిజన్ అభివృద్ధిలో సహకరిస్తున్న మేయర్ సామల బుచ్చిరెడ్డి,డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్,పాలకవర్గ సభ్యులకు డివిజన్ నాయకులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పన్నాల బుచ్చిరెడ్డి, వెంకటరెడ్డి,మాధవ రెడ్డి,రవీందర్ రెడ్డి, ఆటో సత్యం,గణేష్, బ్యాంక్ మల్లయ్య గోపిరెడ్డి,రాధిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మనస్థత్వాలను బట్టి తల్లిదండ్రులు నడుచుకోవాలి



మేడిపల్లి(ప్రజా కలం) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని పల్లవి మోడల్ స్కూల్ లో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్కృతి అనే పేరుతో అతిపెద్ద వేదిక గగన వీధులనంటునట్లుగా ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా ప్రముఖ మనస్తత్వవేత్త కెరీర్ కౌన్సెలర్ నడవడికలో మార్పుల మెళుకువల అధ్యాపకుడు సుధీర్ సంద్ర,పాఠశాల ప్రిన్సిపలు తనూజలు పాల్గొన్నారు. దీప ప్రజ్వలనంతో ప్రారంభించి,తదనంతరం అతిథులను సత్కరిస్తూ స్వాగతం పలికారు. తరువాత విద్యార్థులు విభాగాల వారిగా వివిధ రకాలైన చక్కని నృత్యాలను ప్రదర్శించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రములో ప్రీ ప్రైమరీ విద్యా విభాగమును ముగించుకొని ప్రాథమిక విద్యలోకి అడుగిడుతున్న చిన్నారులను ఈ సందర్భముగా ప్రశంసాపత్రాలను ఇస్తూ సన్మానించారు. ప్రత్యేక ప్రతిభను కనబరిచిన ఉపాధ్యాయులను కూడా వేదిక పైన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా సుధీర్ సంద్ర మాట్లాడుతూ విద్యార్థుల మనస్థత్వాలను బట్టి తల్లిదండ్రులు నడుచుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. నూతన పద్ధతుల ద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధికి ఎలా కృషి చేయాలో తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ తనూజ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు వారిలో దాగిఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తామని తెలియజేశారు. పాఠశాలలో ఆటపాటలు కూడా ఎంతో అవసరమని వాటివల్ల పిల్లలు శారీరకంగా, మానసికంగా బలపడుతారని వివరించారు. చిన్నారుల ప్రతిభను గుర్తించి వారి సృజనాత్మకతకు గుర్తుగా విజేతలకు బహుమతులను అందించారు. విద్యార్థి పెద్దలకు, తల్లిదండ్రులకు విధేయుడుగా నడుచుకున్న వారు ఉత్తమ విద్యార్థిగా రాణించగలరని తెలియజేశారు.

# ప్రజా ఉద్యమాల్లో పనిచేయాలి

## -రైతు సంఘం నాయకులు బండ శ్రీశైలం.



సంస్థాన్ నారాయణపురం.
ఫిబ్రవరి 26. ప్రజా కలం.

తిరిగి ప్రజా ఉద్యమంలో పనిచేయాలని, మండలంలోని కురుమ కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ సిపిఐ(ఎం) నాయకులు కొమ్ము మల్లేశం ను రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం కోరారు. 10 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి ఇటీవల ఇంటికి వచ్చిన కొమ్ము మల్లేశం ను సోమవారం ఆయన కురుమ కొత్తగూడెం గ్రామంలోని మల్లేశం ఇంటి వద్ద ఎర్ర టీ షర్టు అందజేసి పలకరించారు. తిరిగి సిపిఐ(ఎం) అనుబంధ ప్రజా సంఘాల్లో చేరి ప్రజా ఉద్యమాల్లో పనిచేయాలని సూచించారు. ప్రజా ఉద్యమాల్లో తను చేసిన సేవలను ఇప్పటికీ గుర్తుంచు కున్నందుకు పార్టీకి, బండ శ్రీశైలానికి కొమ్ము మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు. కొమ్ము మల్లేశం గతంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకునిగా ప్రజా నాట్య మండలి కళాకారునిగా మండలంలో పనిచేశారు. అతని భార్య కొమ్ము నిర్మల 2013 కంకణాల కూడా ఎంపీటీసీగా ఎంపికయ్యారు. భార్య హత్య కేసులో 10 సంవత్సరాలు జైలు జీవితం గడిపారు. శిక్ష కాలంలోనూ జైలు శాఖ ఆధ్వర్యంలో దేవరకొండలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ లో క్యాషియర్ గా శిక్షకాలం పూర్తి కావడంతో ఇటీవలే ఇంటికి వచ్చారు.

# ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు ఆక్రమణపై ఫిర్యాదు: బిజెపి



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్:నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల, ఎరువులు పార్కుల ఆక్రమణ అక్రమ నిర్మాణాలపై (sy no%, 166/23,149,134,191,186,354,418,319,165,233/13,15,331, చింతలకుంట, కుడి కుంట, నార్ల కుంట,VNR park) సంబంధిత అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన, చర్యలు తీసుకోవడం లేదు. తక్షణమే ఆక్రమణ అక్రమ నిర్మాణాలు పైచర్యలు తీసుకొని సంబంధిత అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈసదర్భంగా బీజేపీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ... ప్రభుత్వ భూములు చెరువులు పార్కుల్లో యదేచ్ఛగా గత బిఆర్ఎస్ పాలకులు తప్పులు ప్రస్తుతం సాగుతున్న కట్టడి చేయాల్సిన మున్సిపల్ రెవెన్యూ, ఇరిగేషన్ హెచ్ఎండిఏ అధికారులు వారికి వత్తాసు పలకడం రాష్ట్ర ప్రభుత్వం మారిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఇంకా టిఆర్ఎస్ నాయకులు కొనసాగడం కాంగ్రెస్ పార్టీ ఆసమర్ధ వైఖరిగా అధికారులు, కబ్జా రాయలు చూస్తున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. బరంపేట, సర్వేనెంబర్ 166/23, BRS ఎమ్మెల్సీ సుంకరి రాజు తన తండ్రి ఆంజనేయులు,PA భరత్ గౌడ్ పేరు మీద ఎక్స్ సర్వీస్ మెన్ కేటాయించిన ప్రభుత్వ భూమి ఆక్రమణ ఓసి లేకుండా అక్రమ రిజిస్ట్రేషన్ దాదాపు 30 గుంటలు ప్రభుత్వ భూమి అదనంగా ఆక్రమణపై సర్వే చేసి, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని & నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ భర్త గోపాల్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా ఇరిగేషన్ శాఖ ఎన్ఓసి లేకుండానే కన్వెన్షన్ హాల్ నిర్మాణం(KGR Convention) నాలాల అక్రమణ, అనుమతులు అవకతలపై విచారణ జరపాలని, బాచుపల్లి పెద్ద చెరువు తూము, నాలా, ప్రభుత్వ భూమి(454) ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేస్తున్న " ఆకృతి కన్స్ట్రక్షన్ పై" హెచ్ఎండిఏ నోటీసులు ఇచ్చిన రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గుర్తు చేశారు. ఎర్రకుంట చెరువు ఆక్రమణ, అక్రమ అనుమతుల, నిర్మాణానికి సహకరించిన బిఆర్ఎస్ నాయకులపై విచారణ జరిపి చర్యలు తీసుకొని చెరువులు కాపాడాలని డిమాండ్ చేస్తూ మిగతా సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూములు చెరువులు పార్కులు ఆక్రమణ అక్రమ అనుమతులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజాస్తులు కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి అరుణ్ రావు, 32 డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పిబి శ్రీనివాస్, ప్రసాద్ రాజు, ఈశ్వర్ రెడ్డి, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ప్రజలతో స్నేహబంధం కలిగి ఉండి రక్షణ కల్పించాలి

## -ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ.



సంస్థాన్ నారాయణపురం.
ఫిబ్రవరి 26. ప్రజా కలం.

మునుగోడు నియోజకవర్గం లోని సంస్థన్ నారాయణపురం మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జగన్ ని స్థానిక మల్లారెడ్డి గూడ గ్రామం నారాయణపురం మండలం నివాసి లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ నర్రి స్వామి కురుమ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు ప్రజలతో స్నేహబంధం ఏర్పరచుకొని ప్రేమ ఆత్మీయతతో శాంతిభద్రతలు పర్యవేక్షిస్తూ ప్రజల యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలియజేస్తూ నూతనంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జగన్‌కి హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు నారాయణపురం మండల ప్రజలందరికీ శాంతిభద్రతలు కల్పించడం కీలకపాత్ర పోషించాలని ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని తెలియజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో అనేకమంది తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాలలో ని ప్రజలంతా అప్రమత్తం గా ఉండాలి: ఎస్.ఐ నాగరాజు




అడ్డగూడూర్ /ఫిబ్రవరి 26:
(ప్రజా కలం ప్రతినిధి )

అడ్డగూడూర్ మండల పరిధిలో ని వివిధ గ్రామాల ప్రజలంతా ఎంతో అప్రమత్తం గా ఉండాలని అడ్డగూడూర్ మండలం పోలీస్ వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మధ్యకాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుచున్నాము, బైకుల దొంగతనాలు, పశువుల దొంగతనాలు, ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలు జరుగుతున్నాయి, మీరు వేరే ఉరు వెళ్లాల్సి వస్తే తప్పకుండా మీ ఇంటి పక్క వారికి మరియు పోలీసు శాఖ వారికి సమాచారం ఇవ్వండి మేము వచ్చి మీ ఇంటి వైపు గస్తీ తిరుగుతాం షాపులు ఉన్నవాళ్లు ఎట్టి పరిస్థితిలోనూ మీ షాపులో క్యాష్ కౌంటర్లు డబ్బు, విలువైన వస్తువులు ఉంచకూడదు షాపు యజమానులు షాపు బయట లోపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. కావున అప్రమత్తంగా ఉండాలి మీ ఇంటి వద్ద లేదా మహిళలు పొలాల వద్ద ఉన్నప్పుడు అపరిచిత వ్యక్తులు అడ్రస్ అడగడానికి లేదా మరేదైనా పని ఉంది అంటూ ఒంటరి మహిళల దగ్గరకు వచ్చి మెడలో గొలుసులు లాక్కొని వెళ్లే ప్రయత్నం చేస్తారు. దానిపైన కూడా ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి మరియు పరిచయం లేని వ్యక్తులు టీవీ రిపేర్ అని ఇంటర్నెట్ కనెక్షన్ అని ఇల్లు అద్దెకు కావాలని వస్తారు వారి విషయంలో జాగ్రత్త వహించాలి. ఈ మధ్యకాలంలో పిల్లల్ని ఎత్తుకుపోతున్నారని అక్కడక్కడ వార్తలు వస్తున్నాయి. రాత్రివేళ ఎవరైనా తెలిసినా వాళ్లు పిలిచినట్టు పిలిచిన తొందరపడి డోర్ తెరవకండి రాత్రి వేళల్లో గ్రామ యూత్ మరియు కమ్యూనిటీ వాళ్ళు కలిసి గ్రామాల్లో తిరిగి పోలీస్ శాఖ వారికి సహకరించండి దొంగతనం అయిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి మీరు జాగ్రత్తగా ఉండండి ఇతరులను జాగ్రత్త పరచండి అని అన్నారు.

# చేపల వేటకు వెళ్లి పెద్ద చెరువులో పడి యువకుడు మృతి



శామీర్ పేట్, ఫిబ్రవరి 26 (ప్రజా కలం ప్రతినిధి ) : యువకుడు సరదాగా చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు పెద్ద చెరువులో పడి మృతి చెందిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు బాధితుల కథనం ప్రకారం మేడ్చల్ మండలం రాజమల్లారానికి చెందిన సంపత్ కుమార్ (27) తన స్నేహితు లైన నవీన్, బ్రహ్మ లతో కలిసి చేపలు పట్టడానికి ఆదివారం ఉదయం శామీర్ పేట పెద్ద చెరువుకు వచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చేపలు పట్టుకుంటూ సరదాగా గడిపారు. సాయంత్రం ప్రమాదవశాత్తు సంపత్ కుమార్ చెరువులో పడి గల్లంతయ్యాడు. దీంతో తోటి స్నేహితులు సంపత్ కుమార్ కుటుంబ సభ్యులకు శామీర్ పేట పోలీసులకు సమాచారం అందించారు.

ఆదివారం చీకటి పడడంతో సోమవారం ఉదయం పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చేపట్టారు. సోమవారం సాయంత్రం సంపత్ కుమార్ మృతదేహం బయటకు తీశారు. సంపత్ కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి బాధితుల ఫిర్యాదు మేరకు శామీర్ పేట ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నియామకపత్రాలు అందజేసిన హన్మంత్ రెడ్డి



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రతిపాదించి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు షఫియుద్దీన్ ఆమోదించి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షలు మిద్దెల జితేందర్ నియమించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ సభ్యులకు నియామక పత్రాలు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మహమ్మద్ షఫియుద్దీన్, కొలన్ హన్మంత్ రెడ్డిలు అందజేశారు. కుత్బుల్లాపూర్ నియోజ కవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా జెస్సి పాల్, ఏ బ్లాక్ సేవాదళ్ అధ్యక్షులుగా ఫలార్ రెహమాన్, బి బ్లాక్ సేవాదళ్ అధ్యక్షులుగా విజయ్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సేవాదళ్ అధ్యక్షులుగా పి.కిరణ్ కుమార్, దుండిగల్ మున్సిపాలిటీ సేవాదళ్ అధ్యక్షులుగా వెంకట్ రెడ్డి బాగిలి, కొంపల్లి మున్సిపాలిటీ సేవాదళ్ అధ్యక్షులు సాయి యాదవ్, గాజులరామారం సేవాదళ్ అధ్యక్షులు శ్రీకాంత్, జగద్గిరిగుట్ట సేవాదళ్ అధ్యక్షులు రషీద్, చింతల్ సేవాదళ్ అధ్యక్షులు సందీప్, సూరారం సేవాదళ్ అధ్యక్షులు గురుమూర్తి, సుభాష్ నగర్ సేవాదళ్ అధ్యక్షులు గుణశేఖర్, కుత్బుల్లాపూర్ సేవాదళ్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్, జీడిమెట్ల సేవాదళ్ అధ్యక్షులు మహేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈసందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... రాబోయే ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ శక్తివంచన లేకుండా పని చేసి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి



వలిగొండ ఫిబ్రవరి 26 ప్రజాకలం- :లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన వలిగొండ పట్టణ కేంద్రంలో భువనగిరి- చిట్యాల ప్రధాన రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిసిన వివరాల ప్రకారం. మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన మంత్రి స్వామి (60) సొంత పని నిమిత్తం వలిగొండ కు వచ్చి తిరుగు ప్రయాణంలో తన టీవీఎస్ మోపెడ్ పై వెళుతుండగా వెనుక నుండి వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుని భార్య మంత్రి మల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని,లారీ డ్రైవర్ ను, లారీని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ,మైసమ్మ దేవాలయల నిర్మాణానికి భూమి పూజ



వలిగొండ ఫిబ్రవరి 26 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక శ్రీ రేణుక ఎల్లమ్మ,మైసమ్మ దేవాలయాల నిర్మాణానికి ఎస్సీ కాలనీ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూరు విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్, పాశం సత్తిరెడ్డి,జంగం శంకరయ్య,సిరికొండ జహంగీర్,మాజీ ఉప సర్పంచి కందుల నరేష్,గ్రామ పెద్దలు కందుల శంకరయ్య,కందుల బాలయ్య,కందుల యాదయ్య,కందుల శ్రీను,కందుల మహేష్,కందుల నరసింహ,(పోలీస్),కందుల యాదయ్య,కందుల అంజయ్య,కదిరేణి స్వామి,దుబ్బ నరసింహ,కందుల యాదయ్య,దుబ్బ మహేష్,కదిరేణి మురళి, గాడిపల్లి మల్లయ్య,గాడిపల్లి యాదయ్య,గాడిపల్లి కృష్ణ,గాడిపల్లి రమేష్,సుక్క యాదయ్య,తాటికాయల సుదర్శన్,సుంకరి కృష్ణ,కోమ్ము రాజు,కందుల కిష్టయ్య,బిక్షపతి,నర్సింహ,తదితరులు పాల్గొన్నారు

# శ్రీ భవాని శంకర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ ఫిబ్రవరి 26 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో



మార్చి 8 నుండి 10వ తేదీ వరకు జరగనున్న శ్రీ భవాని శంకర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆలయ అవరణలో సోమవారం ఇందురు విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్,పాశం సత్తిరెడ్డి,జంగం శంకరయ్య, సిరికొండ జాంగిర్,పంతంగి రాజు,గాడిపల్లి యాదయ్య,కందుల శ్రీను, కందుల మహేష్,కదిరేణి మురళి,కందుల శంకరయ్య, యాదయ్య,భాస్కర్, బాలరాజు,రమేష్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రపతి నిలయంలో ఘనంగా ప్రారంభమైన
# సైన్స్ డే వేడుకలు



హైదరాబాద్, ఫిబ్రవరి 26 (ప్రజాకలం ప్రతినిధి):

బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో సైన్స్ డే వేడుకలు సోమవారం నాడు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలలో మొదటి రోజు "నేషనల్ బుక్ ట్రస్ట్" మరియు "జన విజ్ఞాన వేదిక" వారు బుక్ ఎక్సిబిషన్ ప్రారంభించారు. "సైన్స్ టెక్నాలజీలో తాజా పోకడలు" క్విజ్ పోటీలో సుమారు 31 పాఠశాలలు మరియు 24 కళాశాలల నుండి సుమారు 1,100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. శాస్త్రీయ, పరిశోధన మరియు అభివృద్ధి సంస్థలైన NRSC, NGRI, CCMB, GSI, NSTI, IIIT-H J S 3 ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నుండి చంద్రయ్య సైన్స్ మ్యాజిక్ షో పేరుతో విజ్ఞాన శాస్త్రం ద్వారా ఎలా మాయలు మంత్రాలూ చేయొచ్చో వివరించారు. "మీట్ ది సైంటిస్ట్" కార్యక్రమంలో వివిధ R&D సంస్థల నుండి వచ్చిన శాస్త్రవేత్తలు విద్యార్థిని విద్యార్థులు సందేహాలను నివృత్తి చేసారు. మంగళవారం ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు వివిధ పాఠశాలలు మరియు కళాశాలల ద్వారా సైన్స్ ఎక్సిబిషన్ జరగనున్నదని మరియు సైంటిఫిక్ టెంపర్ మీద సెమినార్లు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్రపతి నిలయ అధికారి డా. కె. రజని ప్రియ తెలిపారు.



# తెలంగాణలో పదికి పైగా సీట్లు గెలుపు ఖాయం

## : ఈటెల రాజేందర్



గజ్వేల్: 26 ఫిబ్రవరి (ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణ కేంద్రంలో విజయ సంకల్ప యాత్ర సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించిన బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్. అనంతరం వారు మాట్లాడుతూ బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో 17 సీట్లలో సంపూర్ణంగా కొట్లాడాలి, 10కి పైగా స్థానాలు గెలవాలి అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 5 క్లస్టర్ లో విజయ సంకల్ప యాత్ర చేస్తున్నామన్నారు. జహీరాబాద్, కరీంనగర్, చేవెళ్ల, మెదక్ పార్లమెంట్ స్థానాల్లో యాత్ర కొనసాగుతుందన్నారు. యాత్రలో మాకు అనేక ధరకాస్తులు వస్తున్నాయి. మా భూములు ప్రాజెక్టులు కోసం, రోడ్డు కోసం గుంజుకుంటే భరించాం కానీ ప్రైవేట్ వ్యక్తుల కోసం కోసం గుంజుకున్న భూములు వెనక్కి ఇవ్వాలని ఆందోళన కొనసాగుతోంది. ఇప్పుడున్న ప్రభుత్వం ఆ భూములు వెంటనే తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న అన్నారు. గజ్వేల్ లో ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చారు. గెలవగానే లక్ష అదనంగా భూ బాధితులకు ఇస్తాం, 18 సంవత్సరాల వయసు పైన భూములు కోల్పోయిన వారికి 5 లక్షల రూపాయలు ఇస్తాం, ఇళ్లకు పట్టాలు ఇస్తాం, ఇల్లు కట్టిస్తాం అని అనేక హామీలు ఇచ్చారు. ఓట్లు డబ్బాల పడే వరకు హామీలు ఇచ్చి, వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కేసీఆర్ ఓడిపోవచ్చు కానీ ఇవన్నీ జన్యూన్ డిమాండ్స్ కాబట్టి వాటిని నెవర్చాలని నేనే ఈ ప్రభుత్వానికి దరఖాస్తు ఇస్తాన్నారు. మొన్న ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఓటు వేశాం కానీ ఈ సారి జెండాలు లేవు మోదీకి ఓటు వేస్తాం అని చెబుతున్నారన్నారు. మోదీ మహిళలకు ఆత్మగౌరవం పెంచే విధంగా టాయిలెట్స్ కట్టించాడు. మున్సిపల్ కార్మికుల కాళ్ళ కడిగి మా గౌరవం పెంచారు. రామగుండం ఎరువుల కర్మాగారం నిర్మించి లైన్ లో నిలబడే బాధ లేకుండా ఎరువులు అందించారు. పది లక్షల రూపాయల వరకు మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించబోతున్నారు. అంతేకాదు ఈ దేశంలో సుభిక్షంగా, సురక్షితంగా బ్రతకాలి అనే మోదీకి ఓటు వేయాలని ప్రజలందరూ అనుకుంటున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే అనేక అక్రమాలు జరిగాయి. 2జి స్పెక్ట్రమ్ స్కాం, కోల్ మైన్ స్కాం, ఫెర్టిలైజర్ స్కాం ఇలా అనేక స్కామ్ లలో మంత్రులు, ఐఏఎస్ అధికారులు అరెస్ట్ అయ్యి జైల్లో వున్నారని గుర్తుచేశారు. కానీ మోడీ హయాంలో ఎక్కడా ఒక్క స్కామ్ లేదు. మొదటి సారి 273 సీట్లతో గెలిస్తే, రెండోసారి 303 సీట్లతో బీజేపీ ని గెలిపించారు. 370 రద్దు, రామాలయ నిర్మాణం, మైనారిటీ మహిళలకు వరమైన ట్రిపుల్ తలాక్ రద్దు లాంటి ఎన్నో తీసుకువచ్చారు. సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ సబ్ కా ప్రయాస్ ను తు చ తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. అందుకే మోదీకి దేశంలో అన్ని వర్గాల అన్ని రకాల ప్రజలు మద్దతు తెలుపుతున్నారన్నారు. ఉక్రెయిన్ రష్యా యుద్ధం జరుగుతున్నప్పుడు యుద్ధం ఆపి విద్యార్థులను తీసుకువచ్చిన ఘనత మోదీది. మన సైనికులు అభినందన్ పాకిస్థాన్ లో చిక్కు పడితే అల్టిమేటం ఇచ్చి తీసుకువచ్చి భారత జాతి ఆత్మగౌరవం నిలిపిన బిడ్డ మన నేవీ ఆఫీసర్స్ కి శిక్ష పడితే దౌత్యపరమైన చర్చ జరిపి తీసుకువచ్చారు. ఒకప్పుడు భారత్ వేరు ఇప్పుడు వేరు, కరోనా కష్టకాలంలో అమెరికాకు, ప్రపంచానికి వాక్సిన్ అందించారన్నారు. ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి, నేషనల్ హైవేలు, విమానాశ్రయాల నిర్మాణం బ్రహ్మాండమైన అభివృద్ధి ఉందన్నారు. మోదీ మళ్ళీ అధికారంలోకి రావాలి భారత దేశం వికసించాలని మేము యాత్ర చేస్తునమ్మనారు. తెలంగాణ ప్రజలారా మోసపు హామీలు నమ్మవద్దు. కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చింది, ఒక్క బస్సు ప్రయాణం తప్ప ఏదీ అమలు కాలేదు. ప్రతి మహిళకు 2500, రైతుబంధు 15000 రూపాయలు, కౌలు రైతులకు 12 వేలు, ఆటో డ్రైవర్లకు 12 వేలు, మహిళలకు 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఏది అమలు కాలేదన్నారు. ధరకాస్తుల పేరుతో మళ్ళీ మోసం చేస్తారు జాగ్రత్త అని అన్నారు. ఈ సారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించి నరేంద్ర మోదీని ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి చేయాలని కోరుతున్నామని అన్నారు.

# రాచకొండ ఉర్సు ఉత్సవాలా పోస్టర్ ను విడుదల



సంస్థాన్ నారాయణపురం. ఫిబ్రవరి 26.( ప్రజా కలం ):

రాచకొండ లో గల హజ్రత్ గాలిబ్ షాహిద్ దర్గా ఎంతో ఆధ్యాత్మిక తను సంచరించుకుందని, చరిత్రత్మకు నిలయంగా ఉందని ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి అన్నారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా వాల్ పోస్టరను ఆమె ఆవిష్కరణ చేశారు. రాచకొండ ప్రాంత ప్రకృతి అందాలు ఊటి అందాలకు తలపిస్తాయని అన్నారు. హిందూ ముస్లిం లు సోదరా భావంతో మత సామరస్యానికి అతీతంగా ఉంటారని అన్నారు. దర్గా మూతవాలి మహమ్మాద్ సులేమాన్ మాట్లాడుతూ వచ్చే మార్చి నెల 6వ తేదీ నుండి 10 తేదీ వరకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని , సూదురా ప్రాంతాల నుండి ఊర్సుకు వచ్చే భక్తులకు మంచినీటి వసతి, వైద్య క్యాంప్, పోలీస్ క్యాంప్, పారిశుధ్య సమస్యలు తలేతకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. మార్చి 6న నారాయణపురం మండలకేంద్రం నుండి గంధం ఊరేగింపు ఉంటుందని ఈ కార్యక్రమానికి మునుగోడు శాసన సభ్యులు గౌ. శ్రీ. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరుకానున్నారని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.

ఈ కార్యక్రములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్, నాయకులు ఉప్పల లింగస్వామి, జక్కిడి బాలరెడ్డి, బాలు నాయకు, మాజీ సర్పంచ్ కొనరెడ్డి నర్సింహా,, ఎండీ నహిమ షరీఫ్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి pacs డైరెక్టర్ ఉప్పల కృష్ణ,వార్డ్ సభ్యులు అడ్డు ముస్తఫా ఖాన్, సురకంటి జనార్దన్ రెడ్డి, ప్రముఖ సింగర్ పాశం రాములు, వృద్ధుల సంఘం అధ్యక్షులు పాశం ధర్మయ్య, ఉప్పల రాజయ్య, అబ్బు, రాచకొండ రవి నాయక్, జనగామ అంజయ్య, చిలివేరు గాలయ్య,జక్కిడి మల్లారెడ్డి, జక్కా భూషణ్, ఇమ్రాన్, బిక్షం, లాలు నాయక్, మహబూబయ మసీదు ఛైర్మెన్ ఎండీ యూసుఫ్, భూపని సంజీవ ఏపూరి గోపాల్, కట్ట లింగయ్య, ఎట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అకాడమీ అధికారులు



హైదరాబాద్, ఫిబ్రవరి 26 (ప్రజాకలం ప్రతినిధి):

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్గా నియమితులైన ఐ జె యు అధ్యక్షులు శ్రీ కే. శ్రీనివాస్ రెడ్డిని మీడియా అకాడమీ అధికారులు, సిబ్బంది నేడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో అకాడమీ చేయవలసిన కార్యక్రమాల గురించి నిశితంగా చర్చించారు. చర్చలలో మీడియా అకాడమీ సెక్రటరీ నాగులపల్లి వెంకటేశ్వరరావు, మేనేజర్ వెంకటేశం, అకౌంట్స్ అధికారి పూర్ణచంద్రరావు, వనజ, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# కేశవ స్మృతి సంవర్దన సమితి 8వ డ్రైవింగ్ స్కూల్ ప్రారంభం




హైదరాబాద్,ఫిబ్రవరి26,(ప్రజా కలం ప్రతినిధి) :కేశవ స్మృతి సంవర్ధన సమితి ఆధ్వర్యంలో చిక్కడపల్లి బాగ్ లింగంపల్లిలో ఎలైట్ డ్రైవింగ్ స్కూల్ ద్వారా 8వ బ్యాచ్ ఉచిత డ్రైవింగ్ శిక్షణ తరగతులను సోమవారం తెలంగాణ ప్రాంత ఆర్ఎస్ఎస్ ప్రచారక్ లింగ శ్రీధర్ జీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేశవ స్మృతి సమర్ధన సమితి ద్వారా అనేక సేవా కార్యక్రమాలలో భాగ్యనగర్ తో పాటు వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఉచిత డ్రైవింగ్ శిక్షణా తరగతులను 8వ బ్యాచ్ లో ప్రారంభించి 20 మందికి శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు ఏడు బ్యాచిలలో 160 మంది యువతి, యువకులు ఉచిత డ్రైవింగ్ శిక్షణ పొంది సమాజంలో మంచి పౌరులుగా బాధ్యతను పొందారు అని శ్రీధర్ వారికి వివరించారు. సంస్థ ద్వారా డ్రైవింగ్ శిక్షణ తరగతులు అనే కాకుండా ఉచిత స్కూటర్ మెకానిక్, వెల్డింగ్ పని తదితర ఉపాధి కల్పించే పనులను శిక్షణ పొందాలనుకునేవారు ఎలైట్ డ్రైవింగ్ స్కూల్ వద్ద సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్ రెడ్డి రామచందర్,బాలయ్య,సునీల్ కుమార్, డ్రైవింగ్ స్కూల్ ప్రొప్రైటర్ ఉపేందర్,కే నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత: కూన

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధి మెట్టకానిగుడాలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో జరిగిన జాతర మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని ఘనంగా సత్కరించారు. స్వామివారి ఆశీస్సులతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలంతా సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ లో... కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గణేష్ నగర్, రిడ్జి టవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామలింగేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా రిట్జ్ టవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.






# కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి

## :ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కొంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి "అపర్ణ పామ్ గ్రూస్" వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద అభివృద్ధి ప్రదాత వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ... అపర్ణ పామ్ గ్రూస్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా నియమితులైన సంగీత భాస్కర్ రెడ్డితో పాటు పానల్ సభ్యులందరికీ శుభాకాంక్షలు. వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు తాత్కాలికమని, అభివృద్ధిలో అందరిని భాగస్వామ్యలు చేస్తూ అందరిని కలుపుకుని, కాలనీ అభివృద్ధిలో తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యదర్శి గోపాలరావు, కోశాధికారి జగదీశ్వర్ రావు, ఉపాధ్యక్షులు బాలరాజ్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక



సంస్థాన్ నారాయణపురం. ఫిబ్రవరి 26. ( ప్రజా కలం ):

ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా తంగెళ్ల సత్తయ్యను ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా తంగళ్ళ సత్తయ్య మాట్లాడుతూ నాపై నమ్మకం వుండి నాకు పదవి బాధ్యత ఇచ్చినందుకు నా వంతుగా బిజెపి పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని రాష్ట్రంలో దేశంలో బిజెపి చేపడుతున్న పథకాలను గ్రామ గ్రామానికి వివరిస్తానని అన్నారు .మరోసారి మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయం అన్నారు ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి గారు యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్ గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరారెడ్డి గారు సురపల్లి శివాజీ గారు బచనగొని దేవేందర్ గారు నారాయణపురం మండల నాయకులకు ధన్యవాదములు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com